విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 7, జులై-2025 4 పేజీలు

నెల్లూరులో ఘనంగా ప్రారంభమైన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ

భక్తుల సంతృప్తే ప్రధాన లక్ష్యంగా ఏర్పాట్లు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలో బారాషహీద్ దర్గా వద్ద రొట్టెల పండుగ ఘనంగా ప్రారంభమైంది. ఇందులో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఐదు రోజుల పాటు బారా షహీద్ దర్గాలో రొట్టెల పండుగ జరగనుంది. కోరికల రొట్టెల కోసం దేశ, విదేశాల నుంచి భక్తులు చేరుకుంటున్నారు. స్వర్ణాల చెరువులో స్నానమాచరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తుల కోసం టెంట్లు, తాగునీరు, ఉచిత భోజన ఏర్పాట్లు చేసింది. దర్గా ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రొట్టెల పండుగ ఎలా వచ్చిందంటే..

మొహరం పర్వదినాల్లో హిందూ ముస్లిములు కలిసి నెల్లూరు చెరువు బారా షహీద్ దర్గా వద్ద వివిధ కోర్కెలు కోరుతూ, నెరవేరిన కోర్కెల కోసం మొక్కులు తీర్చుకుంటూ రొట్టెలు ఇస్తూ పుచ్చుకుంటూ జరుపుకునే ఈ పండుగను రొట్టెల పండుగ అంటారు. ఈ రొట్టెల పండుగలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటారు. మూడు రోజుల పాటు జరిగే రొట్టెల పండుగలో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి వేలాది భక్తులు పాల్గొంటారు. ఆర్కాటు నవాబు కోరిక నెరవేరడంతో మరుసటిఏడాది దర్గాకు వచ్చి కృతజ్ఞత తెలియజేస్తూ, స్వర్ణల చెరువులో రొట్టె విడిచినట్లు ఒక కథనం. ఆ సంఘటనానంతరమే రొట్టెలపండుగ మొదలైందని పెద్దలు చెపుతుంటారు. 1930లలో ఈ రొట్టెల పండుగ మొదలై క్రమం తప్పకుండా జరుగుతూ, స్థానిక పత్రికలలో నమోదు అయి వున్నట్లు తెలుస్తుంది. ఇంటిలో తయారు చేసుకొచ్చిన చపాతీలు (రొట్టెలు) చెరువులోని నీళల్లో దిగి తలపై ముసుగువేసుకొని మార్పిడి చేసుకుంటారు భక్తులు. ఆరోగ్యం గురించి మొక్కు కొంటే ఫలితం కనిపిస్తే మరుసటి ఏడాది ఆరోగ్య రొట్టెకావాల్సిన వారికి పంచి మొక్కు చెల్లిస్తారు. ఇలాగే విద్యా రొట్టె, పెళ్ళి రొట్టె, సౌభాగ్య రొట్టె, సంతాన రొట్టె, వీసా రొట్టె, అభివృద్ధి రొట్టె, సమైక్యాంధ్ర రొట్టె...ఇలా ఎన్నోరకాల రొట్టెలు ఇచ్చిపుచ్చుకుంటారు. వివిధ కోర్కెలకు సంబంధించి స్వీకరించుకున్న రొట్టెలకు బదులుగా తిరిగి మరుసటి సంవత్సరం ఒకటికి రెండు రొట్టెల చొప్పున ఈ స్వర్ణాల చెరువు వద్ద భక్తులకు పంచుతారు. మిగిలిన వాటిని ఈ చెరువులో వదిలేస్తారు. ఇది ఫలానా కోర్కెకు సంబంధించిన రొట్టె అని సులభంగా గుర్తించేందుకు

2

సాయిబాబా ఆలయానికి ఎంపీ వేమిరెడ్డి వెయ్యి కేజీల బియ్యం వితరణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉదయగిరిలోని శ్రీ గణేష్ దత్తసాయి మందిరంలో ఈ నెల 10న నిర్వహించనున్న గురు పౌర్ణమి వేడుకలకు వెయ్యి కేజీల బియ్యం వితరణగా అందజేశారు. శనివారం ఈ మేరకు విపిఆర్ బృందం బియ్యాన్ని సదరు ఆలయానికి అందించారు. ఇటీవల ఉదయగిరి పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహిస్తుండగా.. ఆలయ కమిటీ బృందం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారిని కలిశారు. ఉదయగిరి బిసి కాలనీలో మహిళలంతా సొంత నిధులతో ఆలయాన్ని నిర్మించుకున్నామని, 10న గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నామని, ఎంపీకి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి ఆహ్వానం పలికారు. ఈ నేపథ్యం తో ఎంపీ వేమిరెడ్డి గారు తనవంతుగా 1000 కేజీ బియ్యం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట

2

150 ఏళ్ల చరిత్ర ఉన్న విఆర్ హైస్కూల్‌కు పూర్వ వైభవం- మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరులో అత్యద్భుతంగా అధునాతన టెక్నాలజీతో రూపుదిద్దుకున్న వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవానికి ముస్తాబయింది. సోమవారం రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా ప్రారంభించేందుకు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు జరుగుతున్న ప్రారంభోత్సవ పనులను తన కుమార్తె షరణి తో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు విఆర్ హై స్కూల్ ను పరిశీలించి మంత్రి నారాయణ కమిట్మెంట్ పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూలి 1875 లో వీఆర్ హై స్కూల్ ని ప్రారంభించారన్నారు. తన విద్యాభ్యాసం ఇక్కడే జరిగిందని గుర్తు చేసుకున్నారు. 150 ఏళ్ల చరిత్ర ఉన్న వీఆర్సీ ని వైఎస్సార్సీపీ మూసేసిందని మండిపడ్డారు. శిథిలావస్థకు చేరిన స్కూల్ ని చూసి బాధపడ్డానన్నారు. పూర్వవైభవం కల్పించాలని అప్పుడే సంకల్పించానన్నారు. ఇందుకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ అనుమతి తీసుకొన్నానని తెలిపారు. ఎన్సీసీ, నారాయణ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆధునీకరణ పనులు ప్రారంభించామని చెప్పారు. నా కూతురు షరణి, ఎన్సీసీ సిబ్బంది స్కూల్ ని అద్భుతంగా తీర్చి దిద్దారని అభినందించారు. పేద పిల్లల కోసం డిజిటల్ విద్యను సిద్ధం చేశారన్నారు. ఈ క్రమంలో వి ఆర్ హై స్కూల్ లో సీటు కోసం ఐదువేల మంది దరఖాస్తు చేసారని చెప్పారు. ఒకేరోజులో 1050 మంది నిరుపేద పిల్లలకు సీట్లు కేటాయించామన్నారు. రవాణా కోసం పది బస్సులు ఏర్పాటు చేసామని తెలిపారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ఉచితంగా ఇస్తామన్నారు. ప్రభుత్వం రెండు జతల యూనిఫారం ఇస్తుందని, దానికి తోడుగా నారాయణ సంస్థల నుంచి నాలుగు జతలు ఇస్తున్నామని మంత్రి తెలియజేశారు. దగ్గరలో ఉన్న హైస్కూల్ పిల్లలకు సైకిల్ కూడా ఉచితంగా ఇస్తామన్నారు. నెల్లూరులో ఉన్న అన్ని స్కూల్స్ ని నాలుగేళ్లలో విఆర్సీ తరహాలో సిద్ధం చేస్తామని మాటిచ్చారు. ఈ క్రమంలో డీ ఎస్ ఆర్ కంస్ట్రక్షన్ కంపెనీ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు రెండు స్కూల్స్ దత్తత తీసుకొన్నారని తెలిపారు. సంతపేట మోడల్ స్కూల్ గుంటబడిలో పనులు జరుగుతున్నాయన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికల్లా 14 హైస్కూల్స్ ని ఆధునీకరిస్తామని తెలిపారు. అడగగానే అనుమతిచ్చి , సిబ్బందిని కేటాయించిన మంత్రి నారా లోకేష్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. లిరాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకి వీఆర్సీ ఓ నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఇలా ఉంటుందని కలలో కూడా ఊహించలేదని చెప్పారు. వీఆర్సీ ని చూస్తే ఇలాంటి స్కూల్ లో మేము చదవలేకపోయాం అని అసూయ వేస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూవీఆర్ హై స్కూల్ ని అద్భుతంగా తీర్చి దిద్దిన మంత్రికి అభినందనలు తెలిపారు. పేదపిల్లల కోసం మంత్రి నారాయణ సంకల్పం చాలా గొప్పదని కొనియాడారు.

ఇండోసోల్ కంపెనీ భూసేకరణతో

రగులుతున్న కరేడు రైతుల ఆగ్రహ జ్వాలలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కరేడు గ్రామంలో ఏం జరుగుతోంది.. అక్కడి ప్రజలు ఎందుకు రోడ్డు పైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. ఈ విషయాలు ఎందుకు అంతగా బయటకు రావడం లేదు. నెల్లూరు జిల్లా కందుకూరు, సింగరాయకొండ సమీపంలోని కరేడు గ్రామం మండుతోంది. సారవంతమైన భూములు ఒక కంపెనీకి కట్టబెడతామంటే ఊరుకోబోమంటూ అక్కడి రైతులు రోడ్డెక్కారు. బంగారం పండే తమ భూములను వదిలి తామెక్కడకి పోవాలనేది వారి ప్రశ్న. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆక్కడి ప్రజలు ఇటీవల హైవే దిగ్బంధం చేయడంతో విషయం వెలుగులోనికి వచ్చింది. అక్కడి రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ సీపీఐ, సీపీఎం,ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, బివైసీ పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆరోపిస్తున్నారు. నెల్లూరు జిల్లా కరేడు గ్రామంలో ఇండోసోల్ కంపెనీ భూసేకరణ కార్యక్రమం రసాభాసగా మారింది. ప్రాణాలు పోయినా భూములు మాత్రం ఇవ్వబోమని స్పష్టం చేశారు. శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కరేడు గ్రామ ప్రజలు కన్నెర్ర చేశారు. ఇండోసోల్ కంపెనీకి భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. భూసేకరణ కోసం శుక్రవారం జరిగిన అభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. మొదటి నుంచి ఇండోసోల్‌కు వ్యతిరేకంగా గళం విప్పుతున్నామని అయినా సరే అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అభిప్రాయం తెలుసుకోకుండానే భూములు కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఇండోసోల్ కోసం భూములు కేటాయించి శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. దీనిపై ప్రజలు మండిపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా భూములు కేటాయించి ఇప్పుడు ప్రజాభిప్రాయసేకరణ చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎన్ని రకాలుగా వచ్చినా ఒక్క ఎకరా కూడా పరిశ్రమకు ఇచ్చేది తెగేసి చెప్పారు. దీంతో గ్రామ సభ మొదలైన కాసేపటికే ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు జోక్యంతో పరిస్థితి చక్కబడినా ప్రజల అభిప్రాయం మాత్రం మారలేదు. “ఇండోసోల్ వద్దు.. మా భూములు ఇచ్చేది లేదు, సేవ్ కరేడు” అంటూ ప్రజలు గళమెత్తారు. కనీసం ప్రభుత్వ ప్రతిపాదన ఏంటీ అనే విషయాన్ని కొందరు తెలుసుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారిపై మిగతా ప్రజలు మండిపడ్డారు. భూములు ఇచ్చే ఆలోచన లేనప్పుడు మిగతా వాటి గురించి ఎందుకు ఆరా తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై దాడికి యత్నించారు. మిగతా ప్రజలు జోక్యం చేసుకొని రైతులను వారించారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది. ఇలాంటి వివరాలు తెలుసుకునే వారంతా తమ గ్రామస్తులు కాదని అంటున్నారు. బయట వ్యక్తులు ఇక్కడకు వచ్చి భూములు ఇచ్చేందుకు అనుకూలం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కరేడు గ్రామానికి చెందిన ఒక్క రైతు కూడా భూములు ఇచ్చేందుకు అంగీకరించడం లేదని తేల్చి చెప్పారు.

అధికారులు మాట్లాడుతూ అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగాలు కావాలంటే పరిశ్రమలు రావాలని అన్నారు. కొందరు త్యాగం యావత్ జిల్లాలకు మంచి జరుగుతుందని చెప్పారు. దీనిపై ప్రజలు మండిపడ్డారు. పరిశ్రమలకు భూములు ఇచ్చేసి తామంతా కూలీలుగా మారాలా అంటూ అధికారులను నిలదీశారు. మంచి పటలు పండే భూములు ఎలా ఇస్తామని అధికారులను ఎదురు ప్రశ్నించారు. ఇలా భూములు ఇచ్చుకుంటూ పోతే తిండికి ఫుడ్ దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టి కాలుష్యాన్ని వ్యాప్తి చేస్తారా అని ఎదురు ప్రశ్నించారు. అందుకే అలాంటి పరిస్థితి భవిష్యత్ తరాలకు రాకుండా

ఉండాలి అంటే తాము భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు.

ఉలవపాడు మండలంలోని తీర ప్రాంతమైన కరేడు ఏరియాలో ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటుకు నిర్ణయించింది. దీని కోసం మార్చి 25న ఇండోసోల్‌కు భూములు కేటాయిస్తున్నట్లు జీఓ జారీ చేశారు. జూన్ 19న భూసేకరణ చేస్తున్నామని నోటిఫికేషన్ ఇచ్చారు. వైసీపీ హయాంలో కొంత భూసేకంణకు యత్నించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మరికొంత భూమిని కేటాయిస్తూ మొత్తంగా సేకరించాలని చర్యలు చేపట్టారు. దీనికి వ్యతిరేకంగా రైతులు గళం విప్పారు. రైతులు ఉద్యమ బాట పట్టారు. సేవ్ కరేడు పేరుతో కొన్ని రోజులుగా ఆందోళనలు చేపడుతున్నారు.

అసలు వివాదం ఏమిటి?

“కరేడు” గ్రామం ఉమ్మడి నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. పలువురు ఎనలిస్ట్‌లు, గ్రామ ప్రజలు చెబుతున్న దాని ప్రకారం గత వైసీపీ హయాంలో ఇండిసోల్ అనే కంపెనీ కోసం పీవీ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి 5000 ఎకరాల భూమిని రామాయపట్నం పోర్టు సమీపంలో కేటాయించింది. అది జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుల కంపెనీ అని ప్రజలకు రైతులకు అన్యాయం చేసి భూమిని అప్పజెబుతున్నారు అంటూ వామ పక్షాలు, ప్రజలు ఆరోపించారు. 2024 ఎన్నికల ముందు ఆ భూ కేటాయింపులను మరింత

2

రగులుతున్న కరేడు రైతుల ఆగ్రహ జ్వాలలు

(మొదటి పేజీ తరువాయి)

పెంచారు. యువగళం పాదయాత్రలో భాగంగా పర్యటనకు వచ్చిన లోకేష్ ఆ సంస్థ జగన్ సన్నిహితులదే అని విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆ భూసేకరణ ఆపేస్తారని అనుకున్నామని కానీ ఆలా జరగలేదు అని గ్రామస్తులు అంటున్నారు. రామాయపట్నం సమీపంలో జగన్ ప్రభుత్వం కేటాయించిన భూముల్ని బీపీసీయెల్ రిఫైనరీ కోసం వెనక్కి తీసుకున్నారు. దానికి బదులు 'కరేడు' గ్రామం దగ్గర 8000 ఎకరాలపైగా భూమిని ఇండో సోల్ కంపెనీకి కేటాయించడం వివాదాస్పదమైందని అంటున్నారు వామపక్షాల నేతలు.

"అప్పుడు జగన్, ఇప్పుడు కూటమి కేటాయించిన భూములు అత్యంత విలువైనవని చెబుతున్నారు రైతులు. "రెండేసి పంటలు పండించే భూమి. కాస్త లోతుగా తవ్వితే చాలు నీరు పడే సారవంతమైన భూములు. ప్రైవేటు కంపెనీకి కేటాయించడం ఏంటి. ఇదే ప్రాంతంలో ఎన్నో అప్ల్యాండ్ లేదా డ్రైల్యాండ్‌ను పరిశ్రమకు కేటాయించాలి. తమ భూముల్ని మాత్రం వదిలేయాలి" అని కరేడు గ్రామస్తులు అంటున్నారు.

కరేడు గ్రామానికి చెందిన భూములు వదిలేయాలని నేషనల్ హైవేని దిగ్బంధించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వ అధికారులు వచ్చి వారికి నచ్చజెప్పి తాత్కాలికంగా ఆందోళన అదుపు చేయగలిగారు. ప్రస్తుతానికి గ్రామ సభలు ఏర్పాటు చేసి అక్కడ రైతులు ప్రజలతో సంప్రదింపులు జరుపుతున్నారు. "ఈ భూ కేటాయింపు వల్ల అటు ఇటుగా పదివేల మందికిపైగానే ప్రభావితం అవుతారు. ముందస్తుగా 4వేల ఎకరాల సేకరణకు రాత్రికి రాత్రి నోటిఫికేషన్ ఇచ్చారు" అని ఉద్యమ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇలా రాత్రికి రాత్రే నోటిఫికేషన్ ఇవ్వడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ భూ సేకరణపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తమ ఆందోళనను ఉద్ధృతం చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆందోళన ప్రభావం కందుకూరు నియోజక వర్గంతో పాటు కొండేపి,కావలి లాంటి కీలక నియోజకవర్గాలపైనా పడే అవకాశం ఉందని ఎనలిస్టలు అంటున్నారు. కరేడు భూముల ఆందోళన ఏ స్థాయికి దిగజారుతుందో వేచిచూడాల్సి వుంది.

బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ

(మొదటి పేజీ తరువాయి)

బ్యానర్లు ఏర్పాటు చేస్తారు. మత సామరస్యానికి ప్రతీకగా జరిగే ఈ రొట్టెల పండుగలో రొట్టెలు మార్పిడి చేసుకొన్నభక్తులు జిల్లా లోని కసుమూరు, అనుమసముద్రం పేటలలోని దర్గాలను కూడా సందర్శిస్తారు. చెరువు వద్ద వున్న ఎపి పర్యాటకం వారు ఏర్పాటు చేసే బోటు షికారు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. రొట్టెల పండుగ జరిగే సమయంలోనే బారా షహీద్ దర్గాలో గంధ మహోత్సవం జరుగుతుంది.

రొట్టెల పండుగను ప్రారంభించిన ఆర్కాటు నవాబు

ఆర్కాటు నవాబుల కాలంలో నెల్లూరు చెరువు వద్ద రజకులు బట్టలు ఉతికేవారు. ఈ సందర్భంలో రజకులైన భార్యాభర్తలు చెరువులో బట్టలు ఉతుకుతుండగా పొద్దు పోవడంతో అక్కడే నిద్రపోయారు. రజకుని భార్యకు అక్కడ సమాధులైన బారాషహీద్‌లు కలలోకి వచ్చి ఆర్కాటు నవాబు భార్య అనారోగ్యంతో బాధపడుతుంది, సమాధుల ప్రక్కనున్న మట్టిని తీసుకెళ్ళి ఆమె నుదిటిపై రాస్తే కోలుకుంటుందని చెప్పారు.

ఉదయాన్నే భార్యభర్తలిద్దరు గ్రామంలోకి వెళుతుండగా ఆర్కాటు నవాబు భార్య అనారోగ్యంతో బాధపడుతుంది ఆమెకు సరైన వైద్యం చేసినవారికి విలువైన బహుమతి అందజేస్తామని దండోరా వేయిస్తుంటారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రజకుడు తన భార్యకు కలలో వచ్చిన విషయాన్ని నవాబు ఆస్థానంలో వున్న వారికి వివరిస్తారు. దీంతో రాజు తన అనుచరులను నెల్లూరు చెరువు వద్దకు పంపి అక్కడి మట్టిని తెప్పించుకుని రాజు భార్య నుదుటిపై పూస్తారు. వెంటనే ఆమె ఆరోగ్యం కుదుట పడుతుంది. దీంతో ఆ రాజుకు పట్టలేనంత సంతోషంతో తన భార్యతో కలసి నే ల్లూరు చెరువు సమీపంలోని సమాధుల వద్దకు వచ్చి బారాషహీదులకు ప్రార్థనలు చేసి, తమ వెంట తెచ్చుకున్న రొట్టెల్లో కొన్నింటిని అక్కడి వారికి పంచుతారు. అలా అప్పటి నుండి ఈ రోజు వరకు ఆ ఆనవాయితీ ప్రకారం రొట్టెల మార్పు జరుగుతోంది. కోర్కెలు తీరిన వారు రొట్టెలను తీసుకుని దర్గా వద్ద చెరువులో తడిపి మరొకరికి ఇవ్వడం, కోర్కెలు కోరుకునే వారు వాటిని తీసుకోవడం అప్పటి నుంచి ఆచారంగా వస్తున్నది. ఇలా ఆ విధంగా రొట్టెలు మార్పు చేసుకోవడం అది రొట్టెల పండుగగా మారింది. అప్పట్లో ఈ పండుగను మొహరం నెలలోఒక్కరోజు మాత్రమే జరుపుకునేవారు. కాలగమనంలో భక్తుల తాకిడి ఎక్కువై కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొంటుండంతో ఈ పండుగ 4 రోజులుగా జరుపుకుంటున్నారు.

భక్తుల సంతృప్తే ప్రధాన లక్ష్యంగా ఏర్పాట్లు : కలెక్టర్

సుదూర ప్రాంతాల నుంచి రొట్టెల పండుగకు విచ్చేసే భక్తుల సంతృప్తే ప్రధాన లక్ష్యంగా పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఆదివారం సాయంత్రం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో రొట్టెల పండుగ ఏర్పాట్లను కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అధికారులతో కలిసి పరిశీలించారు. దర్గా ప్రాంగణంలోని పోలీస్ కంట్రోల్ రూమ్, స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేలాదిగా తరలివస్తున్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తుందని చెప్పారు. సిబ్బంది అందరూ తమకు కేటాయిం చిన ప్రాంతాల్లో విధులను ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల హెచ్ఓడి లు నిరంతరం అందు బాటులో ఉంటూ ఏర్పాట్లు పర్యవేక్షించా లన్నారు. క్యూలైన్ల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, త్వరితగతిన దర్శనం చేయించేలా చూడాల న్నారు. దర్గాకు వచ్చిన భక్తులందరూ సంతృప్తిగా దర్శనం చేసుకుని ప్రశాంతంగా తిరిగి వెళ్లడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సింధు ప్రియ, అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

అభివృద్ధికి చిరునామా చంద్రబాబు పాలన : ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన ఫలాల ప్రజలకు వివరించే స్ఫూర్తిదాయక కార్యక్రమ మన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. "సుపరి పాలన తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలం రేబాల పంచాయతి పరిధిలోని నెహ్రూ నగర్ గిరిజన కాలని, ప్రగతి నగర్ ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆమె ఇంటింటికెళ్లి ప్రజ లకు వివరించారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఓపిగ్గా వింటూ ఇల్లిల్లూ తిరిగారు. పరిష్కారానికి అవకాశం వున్న సమస్యలను నాయకులుతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. వివిధ సమస్యలకు సంబంధించి ఆమె ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఏ సమస్య వున్నా సంకోచించకుండా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రజల బాగోగులు తెలుసుకోవడం కోసమే సుపరిపాలంలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతున్నానన్నారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్ళి చంద్రబాబు గారి పరిపాలనలో అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను మనం ప్రజలకి తెలియ చేయాలని కోరారు. ఐదేళ్లుగా అస్తవ్యస్తం అయిన పరిపాలనను చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాకా 3 వేలున్న వృద్ధాప్య పెన్షన్ 4 వేలు, మానవతా దృక్పధంతో దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు చేసి 6 వేలుకు పెంపు, మహిళకు ఉచితంగా 3 సిలెండర్లు, ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం లాంటి సంక్షేమ పధకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. విద్యాశాఖా మంత్రి లోకేష్ సారథ్యంలో మెగా డిఎస్సి ద్వారా కొత్తగా 16 వేల 347 మంది టీచర్స్ రిక్రూట్ చేసుకొని గతంలో నాలుగుగైదు క్లాసులకు ఒక టీచర్ విధానాన్ని రద్దు చేసి క్లాసుకు ఒక టీచర్ విధానం ప్రవేశ పెడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చాక రేబాల పంచాయతి పరిధిలో దాదాపు 30 లక్షలతో వ్యయంతో నిర్మించిన సిసిరోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మండల టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, సీనియర్ టీడీపీ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, బత్తల హరికృష్ణ నెల్లూరు రమణారెడ్డి లతో పాటు బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రొట్టెల పండుగ భక్తులకు విశిష్ట సేవలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగకు వచ్చే భక్తులకు విశిష్ట సేవలందిస్తుందని మాజీ రెడ్ క్రాస్ చైర్మన్ డా. ఎ.వి. సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం, నెల్లూరు బారా షాహిద్ దర్గా రొట్టెల పండగ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించి మాట్లాడుతూ ఈనెల ఆరు నుంచి పదో తారీకు ప్రతిష్టాత్మకంగా జరుగు రొట్టెల పండగలో 24 గంటలు వైద్య సేవలు అందించటంతో పాటు అంబులెన్స్, వీల్ చైర్స్ ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న భక్తులకు ప్రథమ చికిత్స అందించడం జరుగుతుందని, ఎమర్జెన్సీ కేసులను జిజిహెచ్ కు తరలిస్తామని, ఈ వైద్య శిబిరం నందు ఐఆర్సిఎస్ సిబ్బంది, పిఎంపి, ఆర్ఎంపీ సభ్యులు, డి కె డబ్ల్యూ కాలేజీ, కృష్ణ చైతన్య కాలేజీ స్టూడెంట్స్ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్సిఎస్ ఎంసి మెంబర్ దాసరి రాజేంద్ర ప్రసాద్, ఎ.ఓ సిహెచ్ చంద్ర శేఖర్, జి జి హెచ్ దంత వైద్యులు డాక్టర్ ఎంబెటి శ్రీకాంత్, జిల్లా పిఎంపి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, ఆర్ఎంపీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాషా, యూత్ రెడ్ క్రాస్ మెంబర్ కన్యాకుమారి, స్వాతి, వైష్ణవి, విష్ణు, జాకబ్, శ్రీను, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా అండగా ఉంటా :దగుమాటి

విశాలాంధ్ర-కావలి : ఎలాంటి తరతమ్యాలు చూడకుండా పుట్టిన పసి బిడ్డ నుండి కడు వృద్ధుల వరకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా అండగా ఉంటానని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం కావలి పట్టణంలోని రెడ్ క్రాస్ ప్రాంగణంలో రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన, ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో కావలి, పరిసరప్రాంత గ్రామాల మహిళలు 250 మంది రోగానిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. నెల్లూరు రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ శ్రీ లక్ష్మి, తన వైద్య బృందంతో వారికీ పరీక్షలు చేసి, సూచనలు సలహాలు అందజేశారు. ఒక్కో మహిళకు దాదాపు రు. 5వేల రూపాయలు విలువచేసే మొమోగ్రఫీ, సి.బి.ఈ. పాప్ స్మెయర్, బయోప్సీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ రావడానికి గల కారణాలు, తొలి దశలో వ్యాధిని ఎలా గుర్తించాలి? సకాలంలో పరీక్షలు చేయడం వలన కలిగే లాభాలు గురించి డాక్టర్ శ్రీ లక్ష్మి అవగాహన కల్పించారు. కావలి ఐ.ఎం.ఏ. శాఖ 250 మంది మహిళల రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వ్యాధి నుండి కాపాడేందుకు సామాజిక బాధ్యతను స్వీకరించి, ఇంత మెగా క్యాంపు నిర్వహించినందుకు డాక్టర్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ఎమ్మెల్యే కుమార్తె డాక్టర్ వెన్నెల, ఐ.ఎం.ఏ. సీనియర్ సభ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ప్రెసిడెంట్ డాక్టర్ కే.సుబ్బారావు, సెక్రటరీ డాక్టర్ గోపిక్రిష్ణ, కోశాధికారి పి.శివప్రసాద్, క్యాంపు కన్వీనర్ డాక్టర్ నళిని పద్మ, ఐఎంఏ విమెన్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉషా, ఐఎంఏ పింక్ మిషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉషారాణి, సీనియర్ సభ్యులు శ్రీరాం మనోహర్ బాబు, పలువురు గైనకాలజిస్ట్ డాక్టర్లు, రేడియోలజిస్ట్ లు, నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది,రెడ్ క్రాస్ చైర్మన్ డి. రవిప్రకాష్ పాల్గొన్నారు.

వేమిరెడ్డి వెయ్యి కేజీల బియ్యం వితరణ

(మొదటి పేజీ తరువాయి)

మేరకు శనివారం బియ్యాన్ని ఉదయగిరిలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఎంపీ వేమిరెడ్డి దాతృత్వంపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం కోసం బియ్యం ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు. శిర్డీసాయి బాబా ఆశీసులు వేమిరెడ్డి దంపతులపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయ్యన్న, రియాజ్, నలుపోగు రాజా, బొజ్జా నరసింహులు, నాగయ్య, పెద్ద వెంకటయ్య, నాగయ్య, కమిటీ సభ్యులు రాజేశ్వరి, నిరూప, రాజేశ్వరి, రామ కృష్ణారెడ్డి, వాణి, మల్లేశ్వరి, పద్మావతి తదితరులు ఉన్నారు.

తొలి ఏకాదశికి ఎమ్మెల్యే దగుమాటి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కావలి :తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని గీతా మందిరంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే శివాలయం వీధిలోని గాలి గంగమ్మ దేవాలయంలో జరిగిన అభిషేకం కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

జగజీవన్ రామ్‌కు ఘన నివాళులర్పించినఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలం తూమాయి రోడ్డు సెంటర్ లో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించిన రాపూరు మండల ఎంఆర్పిఎస్ కమిటీ సభ్యులు. రాపూరు కలవాయి సైదాపురం మండలాల ఇన్చార్జి చింతకుంట అంకయ్య మాదిగ మాట్లాడుతూ సామాజిక న్యాయంకోరు తూ బడుగు బలహీన వర్గాలహక్కుల పరిరక్షణ అభివృద్ధి కోసం అసమానతలు లేని సమా జం కోసంజీవితాంతం కృషి చేసిన మహోనీయుడు మానవతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాపూరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పచ్చిగల ప్రేమ్ కుమార్ మాదిగ టౌన్ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్ మాదిగ ప్రసార కార్యదర్శి పచ్చి గళ్ళ వెంకటరమణయ్య మాదిగ రాపూరుఎమ్మెస్పీ గ్రామ అధ్యక్షులు చింతగుంట శ్రీనివాసులు మాదిగ రాపూర్ గ్రామ ఉపాధ్యక్షులు తాడి రాజా మాదిగ మరియు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు తూమాటి వెంకటరమణయ్య మాదిగ చనూమూరు వెంకటేష్ మాదిగ మేక కోటి మాదిగ ఓరుపల్లి మురళి మాదిగ చేజర్ల నాగేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

భారత సమైక్యత యజ్ఞంలో సమిధ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ

విశాలాంధ్ర-రాపూరు: భారత సమైక్యత యజ్ఞంలో సమిధ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని రాపూరు మండల బిజెపి అధ్యక్షులు దూడల పెంచలయ్య తెలిపారు. మహోన్నత దేశభక్తుడు దేశం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగా సమర్పించిన మహానేత జన సంఘ పార్టీని స్థాపించిన మహా నేత డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కోల్కత్తాలో జన్మించారు. ఒకప్పుడు కాశ్మీర్లో భారతీయులను రానివ్వము అన్నప్పుడు కాశ్మీర్లోజెండా ఎగరవేశారు. కాశ్మీర్లో ఆనాడు భారతీయులు పోవాలంటేనే అనుమతి తప్పనిసరి. కాశ్మీర్కు ప్రత్యేక హోదా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అక్కడ అమలు అయ్యేది కాదు. ఆర్టికల్ 370 అధికరణ వలన కాశ్మీర్ భారత్లో భాగంగా ఉండేది కాదు. కాశ్మీర్ను భారత్లో అంతర్భాగమని పోరాడినారు. ఏక్ దేశ్ మేదో ప్రధాన్ ఏక్ దేశ్ మేథో నిషాన్ ఏక్ దేశ్ మేదో విదాన్ నహి చలేగా నహి చలేగా అంటూ దేశమంతా తిరిగారు. వ్యక్తి గత ప్రతిష్ట కన్నా దేశ హితమే ముఖ్యం ఇదే ముఖర్జీ విధానం. సమైక్యత కోసం పోరాడాడు. ఆయనను అబ్దుల్లా ప్రభుత్వం అనుమతి లేకుండా కాశ్మీ ర్లోకి వచ్చారని అరెస్టు చేసింది. ఆనాడు ప్రేమ్ డోగ్రా కూడా ఆయన వెంట ఉన్నారు. తరువాత అదే కాశ్మీర్లో అనుమానస్పదంగా మరణించారు. ఈ కార్యక్రమం రాపూరు మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిం దని దూడల తెలిపారు. ఈ కార్యక్ర మం లో మండల అధ్యక్షులు దూడల పెంచలయ్య, ఓబీసీ మోర్చాజిల్లా ఉపాధ్యక్షులు సామర్ల జయసింహా, మండల ఉపాధ్యక్షులు కరిపెం సుబ్రహ్మణ్యం, యువ మోర్చా నాయకులు ఎలికంటి ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.

వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించండి
బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు

విశాలాంధ్ర-కందుకూరు: మాజీ ముఖ్యమంత్రి సంక్షేమ రథసారథి, పేదల పాలిట దైవం, స్వర్గీయ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని కందుకూరు నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహించాలని వైయస్సార్ పార్టీ శ్రేణులకు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జయంతి సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో, మండల కేంద్రాల్లో పలు సేవా కార్య క్రమాలు నిర్వహించి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి స్వర్ణ యుగ పరిపాలనలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ, పేద వర్గ ప్రజలు, మహిళలు సాధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేసుకొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించాలని తెలియజేశారు. పేద ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన విద్య, వైద్యం అందాలని తను ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన కాలంలో ఆరోగ్యశ్రీని, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ విభాగాల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు జగనన్న అభిమానులు అందరూ పాల్గొని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి దివ్యాంగులకు, పేదలకు, ఆసుపత్రులలో ఉన్న రోగులకు పాలు పండ్లు పంపిణీ లాంటి కార్యక్రమాలు కూడా చేయాలని తెలిపారు. దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి ఆశయాలను అమలు చేస్తున్న తనయుడు జగనన్నకు పార్టీ శ్రేణులు అండగా నిలబడాలన్నారు.

కనిపించని యువకుడు..అల్లూరు చెరువులో శవం లభ్యం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మేజరుపంచాయతీ కప్పరాళ్ల తిప్పకుచెందిన ఇరగదిన్నెల నాని (21)శనివారం మధ్యాహ్నంనుండి కనిపించడంలేదని,అదేగ్రామానికి చెందిన కొందరు యువకులు కారులో ఎక్కించు కొనివెళ్లారని, నాని తల్లిశరణ్య ఆదివారం బిట్రగుంట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది.నిందితుల్లో ఒకరిని అదుపులోనికి తీసుకున్న పోలీసులు తమదైనశైలిలో విచారించగా అతనిచ్చిన సమాచారం మేరకు అల్లూరు చెరువులో గుర్రపు డెక్కల నడుమ యువకుడి శవం లభ్యమయ్యింది. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని కావలి ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. అల్లూరు నుండి కావలికి శవాన్ని తరలిస్తున్న సమయంలో గ్రామంలోని మహిళలు, యువకులు జాతీయ రహదారి పైకిపెద్దఎత్తున తరలి వచ్చారు. కేసును కావలి సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు నిర్వహిస్తుండగా హత్యకు గలపూర్తి వివరాలు తెలియవలసిఉంది.

జనసేన ఆధ్వర్యంలో డ్రైనేజీపై నాపరాళ్ళు

విశాలాంధ్ర-ముత్తుకూరు : జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తన సొంత నిధులతో వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామ పంచాయతీ కేంద్రంలోని డ్రైనేజీ కాలువలపై నాపురాలను వేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహరం సందర్భంగా సర్వేపల్లి లో జరిగే పీర్ల పండగ ఏడు రోజులపాటు చేయడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా మా గ్రామంలోని పరిసర ప్రాంతంలో పీర్ల సావిడికి ముందు భాగాన పంచాయతీ కాలువ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి మురుగు వాసనతో ఉందన్నారు.అక్కడికి పీర్ల పండగ జరుపుకోవడానికి వచ్చినటువంటి ముస్లిం సోదరులు ఇబ్బంది పడుతూ ఉంటే అది చూసి మనకెంతో బాధ కలిగించిందని దీంతోఆ కాలవని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, బ్లీచింగ్ కొట్టించి, ఆ కాలువ పైన నాపరాళ్ళు వేయడం జరిగిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలకేదైనా ఇబ్బంది జరుగుతుందని అంటే ముందస్తుగానే వారికి కావలసినటువంటి వసతులను ఏర్పాటు చేయడంలో ముందుంటుంది అన్నారు. అందులో భాగంగా ఎప్పుడు కూడా సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీల్లో ప్రజలకి వెన్నంటి ఉండి వాళ్ల సమస్యలను పరిష్కరించడంలో జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేస్తున్నామని తెలుసారు. మా సొంత నిధులతో ఈ యొక్క కార్యక్రమాన్ని భక్తులు ఇబ్బంది పడకుండా నిర్వహించడం జరిగిందన్నారు. స్థానిక సర్వేపల్లి కూటమి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కూటమి తరపున కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, పినిశెట్టి మల్లికార్జున్, సందూరి శ్రీహరి, మణి,ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

దార్శనికులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ :బిజెపి

విశాలాంధ్ర-కావలి : జాతీయ సమైక్యత మరియు దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడిన మహానేత విద్యావేత్త, ప్రముఖ రాజనీతిజ్ఞుడు మరియు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ 1901 జూలై 6వ తేదీన అసుతోష్ ముఖర్జీ, రాణి జోగ్మయాదేవిలకు పుణ్య దంపతులకు శ్యామాప్రసాద్ ముఖర్జీ జన్మించారు.ఏక్ దేశ్మే దో ప్రధాన్, దో నిశాన్, దో విధాన్ నహీ చలేగా.. నహీ చెలాగా.. అంటూ ఆర్టికల్ 370ని రద్దు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని జనసంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం,వింత రంగారెడ్డి, సి వి సి సత్యం, అమరా వెంకట సుబ్బారావు, మద్దిశెట్టి నరేంద్ర, బెహరా లక్ష్మీనారాయణ, పంది మధుసూదన్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి మంగమూరి వెంకట్ రెడ్డి, పట్టణ కార్యదర్శి మట్టా మల్లికార్జున, వల్లపు తిరుపతయ్య, మొక్క మల్యాద్రి. పసుపులేటి సుధాకర్, దేవండ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పోకూరులో నట్టల నివారణ కార్యక్రమం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : నట్టల నివారణ కార్యక్రమం ఆదివారం పోకూరు గ్రామములో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోకూరు పశు వైద్యులు యస్. సుధాకర్ పాల్గొని నట్టల నివారణ మందులు ప్రతి మూడు నెలలకు ఒక సారి క్రమం తప్పకుండా తాపించుకోవాలని డివర్మింగ్ తాపించడం వలన పొట్టలో ఉన్నా గుండ్రటి నులి పురుగులు, ఖార్జపు జలగలు, బద్దెపురుగులు నశించి ఆరోగ్యం ఉంటాయని రైతులకు వివరించారు. బొబ్బ వ్యాధి (షీప్ ఫాక్స్) వైరస్ ద్వారా వ్యాపించే అంటు వ్యాధి కావున ముందస్తుగా గొర్రెల కాపరులు టీకాలు వేయించుకోవాలని సన్న జీవాల రైతులకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమినేని తిరుమలరావు పాల్గొని ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా ఉచితంగా అందిస్తున్న డివర్మింగ్ మందులను, పశు గ్రాసాల సాగును, అలాగే పశువులు మరియు గొర్రెలు, మేకలకు ముందస్తుగా టీకాలు వేయించుకొని పశు సంపదను కాపాడుకోవాలని అలాగే పశు వైద్య సేవలను వినియోగిచుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం పశు వైద్య సహాయకులు మహిత,అశోక్ రైతులు పాల్గొన్నారు

క్యాన్సర్ పేషెంట్ చికిత్సకు ఐఎఫ్‌సి ఫౌండేషన్ సాయం

విశాలాంధ్ర-కందుకూరు: సింగరాయకొండలో నివాసం ఉండే సుల్తాన్ భాషకి నోటి క్యాన్సర్ రోగం సోకి గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అత్యవసర చికిత్స కోసం ఆర్థికపరమైన కారణంగా అదే ఊరికి చెందిన నాయబ్ ద్వారా, అతని భార్య గత ఐదు సంవత్సరాలుగా కుల మతాలకతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కందుకూరు ఐఎఫ్సి ఫౌండేషన్ వారిని సంప్రదించింది. ఫౌండేషన్ వారు దాతల నుండి సేకరించిన ఇరవై వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్, నాయబ్ రసూల్ (యస్ఎన్ఆర్) పాల్గొన్నారు.

మహావిష్ణువు, అయ్యప్ప దేవాలయం తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని మద్దుల మడుగు సమీపంలో వెలసిన మహావిష్ణువు అయ్యప్ప దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ మహావిష్ణు వు కు,శ్రీ అయ్యప్ప కు ప్రత్యేక,శ్రీ ఆదిలక్ష్మి అమ్మ వారికి,శ్రీ వినాయ కునికి,శ్రీ సుబ్రమణ్యం స్వామికి,శ్రీ అభయాంజనేయ స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు రాము స్వామి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వార్లకు, అమ్మ వార్లకు నైవేద్యం సమ ర్పించి భక్తులకు భగవంతుని ఆశీస్సులు అందించారు ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి తుర్ధ ప్రసాద ములు అందజేసారు.

సుపరిపాలన తొలి అడుగులో పార్టీ నేతలు

విశాలాంధ్ర- కందుకూరు: కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వ రరావు ఆదేశాల మేరకు కందుకూరు మండలం, పట్టణంలోని అన్ని గ్రామ, వార్డులలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సా రెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు దామ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో క్లస్టర్ యూనిట్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు..ప్రతి గ్రామంలో, వార్డు లలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్రంలో కందుకూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలను కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ మరియు గ్రామ వార్డు అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌పిటిఎల్ బిలీవర్స్ అవార్డుకు ప్రకాశం కళాశాల అధ్యాపకుడు ఎంపిక

విశాలాంధ్ర-కందుకూరు: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల, కందుకూరులో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఐ. రామ కోటేశ్వరరావు ఎంపీటీఎల్‌బి లీవర్స్ అవార్డును అందుకున్నారు. ఇది భారత ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధి శాఖ (ఎం హెచ్ ఆర్ డి) ఆధ్వర్యంలోని ఎన్ పి టి ఎల్ సంస్థ అందజేసే ప్రతిష్టాత్మక పురస్కారం. ఆయన ఈ ప్రశంస పత్రాన్ని ఐఐటి మద్రాస్ వేదికగా స్వీకరించారు.రామ కోటేశ్వరరావు వరుసగా నాలుగు ఆన్‌లైన్ టెక్నికల్ కోర్సులు అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్క్స్, డేటా మైనింగ్, సాఫ్ట్ కంప్యూటింగ్ పరిచయం, క్లౌడ్ కంప్యూటింగ్ ం విజయవంతంగా పూర్తి చేశారు. నిరంతర అభ్యాసానికి నిదర్శనంగా ఈ అవార్డు లభించిందని కళాశాల వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా. కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ“ఇలాంటి పురస్కారాలు అధ్యాపకుల నైపుణ్యాలను వెలికితీయడమే కాక, విద్యా ప్రమాణాలను దేశవ్యాప్తంగా చాటిచెప్పే అవకాశాన్ని కల్పిస్తాయి. మా కళాశాల విధానమే అధ్యాపకులను నిరంతరం అభ్యాసం చేయడానికి ప్రోత్సహించడమే. మెరుగైన బోధన అందించేందుకు ఎన్‌పీటీసీఎల్ వంటి వేదికలతో వారు నూతన సాంకేతికతను నేర్చుకోవాలి అనే దృక్పథంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం,” అన్నారు. ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ“అధ్యాపకుల సాధనలు విద్యార్థులకు ప్రేరణగా మారతాయి. ఈ విజయం ఆధారంగా శిక్షణలు, వర్క్‌షాప్‌ల ద్వారా విద్యార్థులకు మరింత ప్రయోజనం కలిగించేలా కార్యాచరణ చేపడతాం,” అని పేర్కొన్నారు.వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు మాట్లాడుతూ “ఇది వ్యక్తిగత గౌరవమే కాక కళాశాల ఖ్యాతిని దేశస్థాయిలో వెలుగులోనికి తీసుకొచ్చే ఘనత. ఇతర అధ్యాపకులకూ ఇది ఉత్తేజాన్ని కలిగిస్తుంది,” అని అన్నారు.కళాశాల టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది రామకోటేశ్వరరావుని హృదయ పూర్వకంగా అభినందించారు.

తెలుగు భాషను పరిరక్షించండి :చలోకర్నూల్.. పాతూరి అన్నపూర్ణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: తెలుగు భాషను పరిరక్షించేందుకు కర్నూలులో జూలై 12. 13 ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి తెలుగు భాష పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని నెల్లూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాతూరి అన్నపూర్ణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం నెల్లూరు టౌన్ హాల్ కళావేదికపై నెల్లూరు జిల్లా రచయితల సంఘం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో హిందీ. బెంగాల్. తమిళం. మలయాళం. మరాఠీ భాషలే మిగిలిపోయి మిగతా మాతృ భాషలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆ ప్రమాదాన్ని గుర్తించి తెలుగు భాషను పరిరక్షించేందుకు కర్నూల్లో ఏర్పాటుచేసిన సమావేశానికి ప్రతి ఒక్కరు వెళ్లాలని ఆమె కోరారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని మండలి బుద్ధ ప్రసాద్. రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి,విహపు బాల సుబ్రమణ్యం,టీజీ వెంకటేష్ వంటి ఎందరో ప్రముఖులు హాజరవుతున్నారు అన్నారు. తెలుగు భాషను పరిరక్షించేందుకు విద్యార్థులు. రచయితలు.కవులు కళాకారులు అందరూ ముందుకు రావాలన్నారు. అందుకు సంబంధించిన బ్రోచర్లు ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్ అధ్యక్షత వహించాడు . ఈ కార్యక్రమంలో తన్నీరు శశికళ, ములుగు లక్ష్మి, మోహన్ రాజు. శ్రీమన్నారాయణ. టి.శ్రీనివాసులు, సయ్యద్ నజమ, డాక్టర్ ఉప్పు జయ భారతి, సందడి అరుణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాబిస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఏడి. చిన్నకేశవులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : పెంపుడు కుక్కలలో వచ్చే రాబిస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చెన్నకేశవులు అన్నారు. ఆదివారంవరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ టీకాల కార్యక్రమము మండల కేంద్రమైన వలేటివారిపాలెం పశు వైద్యాశాలలో జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. ఎంతోటి చెన్నకేశవులు మాట్లాడుతూ ‘పెంపుడు కుక్కలలో రాబిస్ వ్యాధి చాలా ప్రమాదకరమైన సంక్రమణ వ్యాధి అని,కుక్కలు నుండి మనుష్యులకు సోకే అవకాశముందని. కనుక ఈ వ్యాధి పట్ల అప్రమతంగా ఉండి సంవత్సరానికి ఒక్కసారి ఈ వాక్సిన్ చేయించుకున్నట్లయితే ఈ వ్యాధి నుండి మన పెంపుడు కుక్కలతో పాటు మనం కూడా రక్షించుకోబడతామని తెలియజేశారు . వాక్సిన్ పశువైద్యాశాలలో ఎప్పుడు అందుబాటులో వుంటాయని ముందస్తుగా చేయించుకున్నట్లయితే మంచిదని తెలిపారు. ఈ సందర్భంగా 15కుక్కలకు వాక్సిన్ చేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమములో పెంపుడుకుక్కల యజమానులతోపాటు మొబైల్ వెహికల్ డాక్టర్ వాసంతి, లైవస్టాక్ అసిస్టెంట్ శ్రీలత, కిరణ్, రమేష్, శ్రీమాన్, వెంకటేశ్వర్లు, అభి, శరత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏకలవ్య మహారాజు జయంతి

విశాలాంధ్ర-కావలి : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని బాలకృష్ణారెడ్డి నగర గిరిజన ఎరుకల కాలనీలో ఏకలవ్య మహారాజు జయంతిని ఎరుకల కుటుంబ సభ్యులు సమక్షంలో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నాం. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి కల్లయ్య మాట్లాడుతూ ఉదయాన్నే ఏకలవ్య మహారాజుని తలుచుకొని ఏ పని మొదలుపెట్టిన విజయం సాధిస్తామని తెలియజేసినారు. ప్రతి ఎరుకుల ప్రజలందరూ ఒకే తాటిపై నిలిచి ఏకలవ్య మహారాజుని స్మరించుకొని ఆయన ఆశయాలను ఇలాగే కొనసాగిస్తామని తెలియజేసినారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు.ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొట్లగుంట శ్రీహరి నాయుడు అశ్విని బోగిరి రవణమ్మ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బోగిరి ప్రభాకర్, గిరిజన డైరెక్టర్ ఆవుల అరుణ్ అమ్మగారు 16వ వార్డు అధ్యక్షుడు ఇగుటూరి మాల్యాద్రి . బాబ్జి మొగిలి విజయ్ కుమార్ నాయబ్ రసూల్ కామంచి శ్రీనివాసులు మొగిలి సురేష్ మొగిలి బాబు, గిరిజన ఎరుకల పెద్దలు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా వెలిచర్ల ధనకోటి

విశాలాంధ్ర - ఉలవపాడు : వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కీలక బాధ్యతలో నన్ను నియమించిన పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి కి, మరియు కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. గ్రామస్థాయిలో పార్టీకి మరింత బలం చేకూర్చేందుకు నా సేవలను రెట్టింపు చేస్తానని, ఈ సందర్భంగా పార్టీ నేతలకు మరియు కార్యకర్తలకు తెలియజేస్తున్నాను.

బ్రైన్ స్ట్రోక్‌తో కండక్టర్ రసూల్ అహమ్మద్ మృతి

వోశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఆర్టీసిలో కండక్టర్‌గా పని చేస్తున్న ఎస్ కె రసూల్ అహమ్మద్(ఈ నెంబర్ 514535) బ్రైన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. మితబాషి వివాదం రహి తతుడైన రసూల్ అహమ్మద్ మృతి చెందడన్న విషయం తెలుసుకొన్న సాటి ఉద్యోగులు దిగ్భ్రాంతి చెందారు. రసూల్ అహమ్మద్ నెల్లూరులో ఆదివారం ఇంటి నుండి రాపూరుకు డ్యూటీకి రావడానికి బయలు దేరుతుండగా పడిపోవడంతో హాస్పిటల్ తీసుకోని పోగా డాక్టర్ బ్రైన్ స్ట్రోక్ అని చెప్పడం అతను మృతి చెందారని రసూల్ స్థానికంగా రాపూరు మండలం పెనుబర్తి గ్రామం ప్రస్తుతం నెల్లూరులో వున్నారు. అతనికి బార్య, అమ్మాయి, అబ్బాయి,అమ్మాయి ఎంబిబిఎస్ పూర్తి చెసి పీజి చెయ్యాలని, అబ్బాయి బిటెక్ ఈఈఈ చెసి ప్రైవేట్‌గా ఉద్యోగం చెస్తున్నారు.

శేష పాన్పు పై శయనిస్తూ పెనుశిల లక్ష్మీనరసింహుని వైభోగం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో తొలి ఏకాదశ సందర్భంగా పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి శేషహవానంపై శయనిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. పెంచలకోన క్షేత్రంలో తొలి ఏకాదశి వేడుకలను భక్తి శ్రద్ధలతో మేళతాళాలు, మంగళవాయిద్యాలు, ఆలయ అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య ఆడంబరంగా జరిగాయి. మహావి ష్ణవు అలం కరణలో పాల కడలిపై శేషపాన్పుపై శయనిస్తూ ఉన్న పెనుశిల లక్ష్మీ నృసింహుడిని కొలువు దీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారి ప్రత్యేక అలంక రణ భక్తులకు కనువిందు చేసింది. ఆళ్వారు స్వాములను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వ హించారు. గోవింద, పెంచల నామ స్మరణలతో మరోసారి క్షేత్రం మారు మ్రోగింది. ఆలయంలో ప్రత్యేక పూల అలంకరణ ఆకట్టుకుంది. వివిధ రకాల ప్రత్యేక వంటకాలను తయారు చేయించి ఉత్సవర్లకు నైవేద్యంగా సమర్పించారు.

మాతమ్మకు పొంగళ్ళు

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు మాతమ్మకు ఆదివారం పొంగళ్ళు పెట్టుకున్నారు .ఉభయ దాతలుగా శివయ్య పద్మావతి దంపతులు వ్యవహరించారు. ప్రత్యేక పూల అలంకరణ పూజలు నిర్వహించి ముక్కులను తీర్చుకున్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున బంధుమిత్రులు భక్తులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతుల ఆందోళన

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు పంచాయతీ అలగాయ పాలెం విద్యుత్ సబ్బేషన్ వద్ద వేరుశనగ రైతులు ఆందోళన చేశారు. పంట పొలాలు ఎండిపోతున్న విద్యుత్ సరఫరా సరిగా చేయడం లేదని సిబ్బంది ఎన్నిసార్లు అడిగినా సరైనటువంటి అధికారులు లేకపోవడం చేత సిబ్బంది కొరత ఉండటం చేత సక్రమంగా విద్యుత్ అందించలేకపోతున్నామని సిబ్బంది తెలుపుతున్నారని రైతులు ఆందోళన చెందారు. పంట పంటపొలం నీరు లేక ఎండిపోతుందని ఈ విషయమై ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించకపోగా సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న కొందరు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ రైతుల పట్ల అమర్యాదగా మాట్లాడుతున్నారని అక్కడ పొలాలు పండించుకునే రైతులందరూ ఒకసారి గా సబ్ స్టేషన్ వద్దకు వచ్చి మా పొలాలు ఎండిపోతున్నాయి మీరు సక్రమంగా విద్యుత్ సరఫరా ఎందుకు చేయరు అని నిలదీశారు ఈ విషయమే ఉన్నదా అధికారులు అడగగా గతంలో అధికారులు సైతం నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో రైతులు చేసేదేమీ లేక ఊరుకుండి పోయారు కళ్ళముందే పంట ఎండిపోతుంటే ఇక తప్పదని సబ్ స్టేషన్కు వచ్చి ఎలాగైనా మాకు విద్యుత్ సౌకర్యం కలిగించండి అని అక్కడున్న సిబ్బందిని నిలదీశారు ఎంతసేపటికి వారు సమాధానం చెప్పకపోవడంతో పై అధికారులు సమాచారం తెలిపారు. వారైనా రైతుల గోడు పట్టించుకుంటారా లేక ఊరుకుంటారో లేదో చూడాలి